ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.12.02.2026 సమయం. 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు చెప్పారు.

2. రాష్ట్రంలోని ఏడు నగర పాలక సంస్థలు, 116 పురపాలక సంఘాల్లో రేపు జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి.

3. ఈ విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్ స్క్రీన్ మార్కింగ్ (OSM) పద్ధతిలో జరుగుతుందని CBSE తెలిపింది.

4. వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది.

-------------------------

**<u>యూబీఎస్</u>**

ప్రపంచంలోనే అత్యంత ప్రతిష్ఠాత్మక ఆర్థిక సంస్థలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారిందని , గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ (జీసీసీ)ల కోసం తమ ప్రభుత్వం బలమైన ఎకో సిస్టమ్ ను నిర్మిస్తోందని పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు చెప్పారు. స్విట్జర్ లాండ్ కు చెందిన ఆర్థిక సేవల సంస్థ యూబీఎస్ విస్తరణ కార్యక్రమాన్ని ఆయన నిన్న ప్రా రంభిచారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలు , స్థిరత్వంపై అంతర్జాతీయ పరిశ్రమలకు గల నమ్మకానికి యూబీఎస్

కార్యకలాపాల విస్తరణ ఒక నిదర్శనమని అన్నారు. ఈ సంస్థ రాకతో ప్రపంచంలోని పది అగ్రశ్రేణి అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు హైదరాబాద్‌లో తమ ఉనికిని చాటుకున్నట్లయింది అన్నారు. హైదరాబాద్ లోని ప్రతిభావంతులు , మౌలిక వసతులు తమ వ్యాపార కార్యకలాపాలకు కలిసొచ్చే అంశాలని సంస్థ ప్రతినిధులు అన్నారు. వచ్చే రెండేళ్లలో సుమారు 3 వేల మంది నిపుణులను నియమించుకుంటామని చెప్పారు.

డెస్క్

<u>మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు</u>

రాష్ట్రంలోని 7 నగర పాలక సంస్థలు , 116 పురపాలక సంఘాల నిన్న `జరిగిన పోలింగ్ కు సంబంధించిన ఓట్లను రేపు లెక్కిస్తారు. అందుకోసం 136 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తవుతున్నాయి. సుమారు 73.01 శాతం మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. నగరపాలక సంస్థల్లో 75.88 శాతం , పురపాలక సంఘాల్లో 66.05 శాతం పోలింగ్ నమోదైంది. ఎక్కువ మంది మహిళలే ఓటు హక్కును వినియోగించుకున్నారు.
నగర పాలక సంస్థల్లో అత్యధికంగా నల్గొండలో 77.36 శాతం , అత్యల్పంగా నిజామాబాద్ లో 59.12 శాతం పోలింగ్ నమోదైందని అధికారవర్గాలు తెలిపాయి. చెదురుమదురు సంఘటనలు మినహా పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందిని , ఎక్కడా రీపోలింగ్ కు అవసరం పడలేదని ఎన్నికల సంఘం పేర్కొంది.
నగర పాలక సంస్థల మేయర్లు , ఉప మేమర్లు ,పురపాలక సంఘాల చైర్మన్లు , వైస్ చైర్మన్ల పదవులకు ఈనెల 16న పరోక్ష పద్ధతిలో ఎన్నికల జరుగుతాయి.

డెస్క్

<u>నిజామాబాద్</u>

నిజామాబాద్ జిల్లాలోని 4 పురపాలక సంఘాల్లో 61.90 శాతం పోలింగ్ నమోదైంది. మొత్తం 146 వార్డులకు 729 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ జరిగింది. నిజామాబాద్ నగర పాలక సంస్థలో 59.12 శాతం, ఆర్మూర్ పురపాలక సంఘంలో 68 , బోధన్ లో 68.64, భీమ్‌గల్ పురపాలక సంఘంలోల 69.78 శాతం పోలింగ్ పోలింగ్ నమోదైంది.

**పీటీసీ....కామారెడ్డి**

**కామారెడ్డి జిల్లా...**

కామారెడ్డి జిల్లాలోని 4 మున్సిపాలిటీలలో  సగటు 69.48  శాతం పోలింగ్ నమోదైంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న 92 వార్డులకు గానూ 239 కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. కామారెడ్డిలో 65.94 శాతం, ఎల్లారెడ్డిలో 79.77 శాతం, బాన్సువాడ 73.66 శాత పోలింగ్ నమోదైంది.

**పీటీసీ....కామారెడ్డి**

**కరీంనగర్ జిల్లా**

కరీంనగర్ నగర పాలక సంస్థలో నిన్న జరిగిన పోలింగ్ లో 62.98 శాతం ఓట్లు పడ్డాయి. జిల్లాలోని జమ్మికుంట పురపాలక సంఘంలో 79.81 శాతం, హుజురాబాద్ లో 81.47 శాతం, చొప్పదండిలో 78.76 శాతం పోలింగ్ నమోదైంది.

**పీటీసీ – కరీంనగర్**

**రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని పురపాలక ఎన్నికల్లో 77.70 శాతం పోలింగ్ నమోదైందని కలెక్టర్ గరీమ అగర్వాల్ తెలిపారు. సిరిసిల్ల మున్సిపాలిటీలో 77.55 , వేములవాడలో77.99 నమోదు అయిందరి తెలిపారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**నిర్మల్**

నిర్మల్ జిల్లాలోని నిర్మల్, భైంసా, ఖానాపూర్ పురపాలక సంఘాల ఎన్నికల్లో సగటున 65.60 శాతం పోలింగ్ నమోదైంది. ఈసారి పోలింగ్ శాతం తక్కువగా నమోదైంది.

**పిటిసి..నిర్మల్**

**సంగారెడ్డి**

సంగారెడ్డి జిల్లాలోని 11 పురపాలక సంఘాల్లో  సరాసరిన  76.01 శాతం నమోదైంది.

**పీటీసీ...సంగారెడ్డి**

**భద్రాద్రి కొత్తగూడెం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కొత్తగూడెం నగరల పాలక సంస్థ , అశ్వరావుపేట, ఇల్లందు పురపాలక సంఘాల్లో 73.60 శాతం పోలింగ్ నమోదు అయినట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు.

**పీటీసీ – భద్రాద్రి కొత్తగూడెం**

**ఆసిఫాబాద్ జిల్లా**

అసిఫాబాద్ జిల్లాలోని రెండు పురపాలక సంఘాలు ఆసిఫాబాద్, కాగజ్ నగర్ లో సగటున 67.17 శాతం ఓట్లు పడ్డాయి .

**పీటీసీ..ఆసిఫాబాద్**

**జనగామ జిల్లా**

జనగామ జిల్లాలోని జనగామలో 79.6 శాతం , స్టేషన్ ఘన్పూర్ పురపాలక సంఘంలో 84.47శాతం పోలింగ్ నమోందైంది.

**పీటీసీ...జనగామ**

**వరంగల్ కౌంటింగ్**

వరంగల్ జిల్లాలోని నర్సంపేట, వర్ధన్నపేట పురపాలక సంఘాలకు రేపు జరిగే ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద వెల్లడించారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ...

**బైట్: కలెక్టర్ సత్య శారద**

**వరంగల్ - పీటీసీ**

## CBSE

ఈ విద్యా సంవత్సరం నుంచి 12వ తరగతి జవాబు పత్రాల మూల్యాంకనం ఆన్ స్క్రీన్ మార్కింగ్ (OSM) పద్ధతిలో జరుగుతుందని CBSE తెలిపింది. విద్యా విధానంలో పారదర్శకత పెంపులో భాగంగా ఈ చర్య తీసుకుంటున్నట్లు తెలిపింది. అయితే పదో తరగతి జవాబు పత్రాల

మూల్యాంకనంలో ఎలాంటి మార్పులు లేవని, గతంలో మాదిరిగానే భౌతికంగా జరుగుతుందని పేర్కొంది.

**NSD**

<u>**సిలబస్**</u>

ఉపాధి కల్పనే ధ్యేయంగా ప్రభుత్వ డిగ్రీ , పాలిటెక్నిక్, విశ్వవిద్యాలయ పాఠ్య ప్రణాళికలో మార్పులు చేస్తున్నట్లు ప్రభుత్వ సలహాదారు కె. కేశవరావు తెలిపారు. విద్యార్థులకు ఆసక్తి రంగాలలో నైపుణ్యాభివృద్ధికి శిక్షణ దిశానిర్దేశం చేయాలని అధ్యాపకులకు సూచించారు. డిగ్రీ, పాలిటెక్నిక్ కోర్సులు పూర్తి చేసిన వారికి రాష్ట్ర ఉన్నత విద్యాశాఖ ఆధ్వర్యంలో పరిశ్రమల్లో శిక్షణ అందించే అంశంపై ఆయన నిన్న ఉస్మానియా విశ్వవిద్యాలయంలో సమీక్షించారు.

**డెస్క్**

<u>**వందేమాతరం**</u>

జాతీయ గీతాలు వందేమాతరం, జనగణమనను ఆలపించడంపై కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. జనగణమన గీతానికి ముందు వందేమాతరం గీతంలోని ఆరు చరణాలను పాడాలను పేర్కొంది. రాష్ట్రపతి పాల్గొనే, త్రివర్ణ పతాక ఆవిష్కరణ కార్యక్రమాల్లో, గవర్నర్లు ప్రసంగించే కార్యక్రమాల్లో వందేమాతరం ఆరు చరణాలను ఆలపించడం గానీ, కీ బోర్డుపై వినిపించడం గానీ చేయాలని హోం మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

**NSD**

<u>**సమ్మె**</u>

కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తోందని ఆరోపిస్తూ కార్మిక సంఘాల సంయుక్త ఫోరం ఈరోజు సమ్మె నిర్వహిస్తోంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో జాతీయ కార్మిక సంఘాలు ఆందోళన చేపట్టా యి. ఈ సమ్మె వల్ల సింగరేణిలో 2 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తికి నష్టం వాటిల్లవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.

**పీటీసీ, మంచిర్యాల**

**<u>వీబీ జీ రామ్ జీ</u>**

కేంద్ర ప్రభుత్వం కూలీల కోసం వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీ వికా మిషన్ (వీబీ జీ రామ్ జీ) నూతన చట్టం తీసుకురావడం చాలా సంతోషకరమని తంగళ్ళపల్లి గ్రామానికి చెందిన యువ రైతు జూకంటి అఖిల్ అన్నారు. ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ జూకంటి అఖిల్**

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

**<u>హైడ్రా</u>**

అన్యాక్రాంతమైన ప్రభుత్వం స్థలాలను పరిరక్షించే క్రమంలో భాగంగా హైడ్రా తన కార్యకలాపాలను కొనసాగిస్తోంది. జూబ్లీహిల్స్ లోని అపోలో అసుపత్రి సమీపంలోని పార్కు స్థలాన్ని కాపాడింది. ఆ మేరకు హైడ్రా అక్కడి మూడంతస్తుల నిర్మాణాన్ని తొలగించింది. అలాగే ఖానామెట్టులో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ సమీపంలోని 5 ఎకరాల స్థలం చుట్టు కంచె ఏర్పాటు చేసింది.

**MSM**

**<u>సమ్మక్క సారలమ్మ</u>**

మేడారం సమ్మక్క సారలమ్మ జాతర హుండీల లెక్కింపు నిన్నటితో ముగిసింది. హుండీల ఆదాయం 13 కోట్ల 25 లక్షల 83 వేల 269 రూపాయలు వచ్చినట్టు దేవాదాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఈనెల 5వ తేదీ నుంచి 400 మంది సిబ్బంది లెక్కింపు ప్రక్రియను పూర్తి చేశారు.

**వరంగల్ - పీటీసీ**

**<u>వాతావరణం</u>**

వచ్చే రెండు రోజుల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్ ( యు)లో అత్యల్పంగా 12.3 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. 15

మండలాలకు గాను 8 చోట్ల ఎల్లో అలర్ట్ కొనసాగుతోంది. మరో రెండు రోజుల పాటు ఇదే పరిస్థితి కొనసాగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

**డెస్క్, పీటీసీ – ఆసిఫాబాద్**